ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 67 | పేజీలు: 5 | వెల: రూ.3/- | గురువారం 19 జూన్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# హైదరాబాద్‌కి గూగుల్ గౌరవం




### జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం రేవంత్

### డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని వెల్లడి

### తెలంగాణ రైజింగ్‌లో గూగుల్ తోడ్పాటు అవసరమన్న సిఎం

**హైదరాబాద్, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

ప్రపంచం మొత్తం డిజిటల్ యుగంగా మారుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డిజిటల్ సమాచారం భద్రంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉన్నట్లే అని చెప్పారు. హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. జీఎస్ఈసీ కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. డిజిటల్ భద్రతే దీని ప్రధాన లక్ష్యమని చెప్పారు. 'గూగుల్ ఇన్నోవేటివ్ కంపెనీ.. మాది ఇన్నోవేటివ్ ప్రభుత్వం. నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేశాం. ఉత్తమ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ మారుతోందని ఈ సందర్భంగా అన్నారు.. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ మారాలన్న లక్షయంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. తెలంగాణ రైజింగ్‌లో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా

..మిగతా 4లో



## బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

### నేడు ఢిల్లీలో కేంద్రమంత్రిని కలవనున్న సిఎం

### పోలవరం-బనకచర్లతో తెలంగాణకు అన్యాం

### ఎంపిలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఉత్తమ్

**హైదరాబాద్, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

బనకచర్ల విషయంలో ఎపి దూకుడుకు కళ్లెం వేసేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు గురువారం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సిఆర్ పాటిల్‌ని సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల నేతృత్వంలోని బృందం కలవనుంది. బుధవారం సాయంత్రం గోదావరి-బనకచర్లపై ఎంపిలకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి సిఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ఎంపిలు, బిజెపి ఎంపిలు డికె అరుణ, రఘునందన్ రావు, బిఆర్ఎస్ ఎంపి రవిచంద్ర, ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. పోలవరం-బనకచర్ల విషయంలో ఎపి విభజన చట్టాన్ని ఉల్లంఘిస్తోందని అన్నారు. ఎపి రిపోర్టుపై స్పందించాలని కేంద్రం తమని అడిగిందని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను కేంద్రానికి సమర్పిస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. తను, సిఎం

..మిగతా 2లో

## కేంద్రమంత్రి ఖట్టర్‌తో కిషన్ రెడ్డి భేటీ



### మెట్రో విస్తరణ తదితర అంశాలపై చర్చ

**న్యూఢిల్లీ, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో శ్రమ్ శక్తి భవన్‌లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. తెలంగాణలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల స్థితి గురించి చర్చించారు. మరీ ముఖ్యంగా హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులకు కేంద్ర ప్రభుత్వ సహకారం అంశంపై చర్చ జరిగింది. మెట్రో ఫేజ్-2 కోసం తెలంగాణ ప్రభుత్వం పంపించిన డీపీఆర్ ఇటీవలే అందిందని ఖట్టర్ తెలిపారు. ఈ

..మిగతా 2లో



ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం

## చెల్లించుకోక తప్పదు

### జి7 సదస్సులో ప్రధాని మోడీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి ప్రధాన శత్రువని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కెనడాలో జరిగిన జీ7 సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదాన్ని

..మిగతా 2లో




## రూ.3వేలకే ఫాస్టాగ్ పాస్

### ఏడాదికి 200 ట్రిప్పులు- కేంద్రం కీలక నిర్ణయం


### దేశవ్యాప్తంగా హైవే ప్రయాణాన్ని మరింత సులభతరం చేసే దిశగా కేంద్ర సర్కారు కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

హైవేలపై రాకపోకలు సాగించే వాహనదారులకు గుడ్ న్యూస్. దేశవ్యాప్తంగా హైవే ప్రయాణాన్ని మరింత సులభతరం చేసే దిశగా కేంద్ర సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. కేవలం రూ.3వేలతో ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌ను తీసుకుంటే దేశవ్యాప్తంగా అన్ని జాతీయ రహదారులపై నిశ్చింతగా, సాఫీగా ఏడాదంతా రాకపోకలు సాగించొచ్చు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచే వార్షిక పాస్‌ల జారీ ప్రక్రియ మొదలవుతుందని కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ బుధవారం వెల్లడించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. ఫాస్టాగ్ వార్షిక పాస్‌ల జారీ కోసం త్వరలోనే రాజ్‌మార్గ్ యాత్రా యాప్‌తో పాటు ఎన్‌హెచ్ఏఐ, ఎంఆర్‌టీహెచ్ అధికారిక వెబ్‌సైట్లలో

..మిగతా 2లో

## ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది వాస్తవం



### విచారణకు ఎక్కడికైనా వస్తా: వైఎస్ షర్మిల

### నా ఫోన్, నా భర్త ఫోన్, నా దగ్గరివాళ్ల ఫోన్లు ట్యాప్ చేశారు

### ఫోన్ ట్యాప్ జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధారించారని వెల్లడి

**అమరావతి, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది వాస్తమేనని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

..మిగతా 2లో



## ఇండోనేషియాలో బద్దలైన అగ్నిపర్వతం

### బాలిలో దిగకుండానే వెనక్కి మళ్లిన విమానం

**న్యూఢిల్లీ, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

తూర్పు ఇండోనేసియాలోని లెవోటోబి లకిలకి అగ్నిపర్వతం బద్దలవ్వడంతో దానికి సమీపంలో బాలికి వెళ్లే ఎయిరిండియా విమానం వెనక్కి మళ్లింది. అక్కడి నుంచి తిరుగుపయనమైన విమానం బుధవారం ఢిల్లీకి సురక్షితంగా చేరుకున్నట్టు అధికారులు

..మిగతా 2లో

## ఇజ్రాయెల్‌తో కలిసి దాడి చేస్తే కోలుకోలేని దెబ్బకొడతాం



### అమెరికాకు ఇరాన్ సుప్రీం లీడర్ వార్నింగ్

### అమెరికా హెచ్చరికలపై స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ

### లొంగిపోయే ప్రసక్తే లేదని వెల్లడి

2

## ఇరాన్‌లోని న్యూక్లియర్ సైట్లపై ఇజ్రాయెల్ దాడి



### కరజ్, టెహ్రాన్‌లలోని 'సెంట్రిఫ్యూజ్' తయారీ యూనిట్లు ధ్వంసం

### ధ్రువీకరించిన అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ

2

# ఇజ్రాయెల్‌తో కలిసి దాడి చేస్తే
# కోలుకోలేని దెబ్బకొడతాం

**అమెరికాకు ఇరాన్ సుప్రీం లీడర్ వార్నింగ్**

**అమెరికా హెచ్చరికలపై స్పందించిన ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ-**

**లొంగిపోయే ప్రసక్తే లేదని వెల్లడి**

**న్యూఢిల్లీ, జూన్ 18 (ప్రభాత ఉదయం)**

ఇజ్రాయెల్‌తో ఘర్షణలు ఆపి, ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన నేపథ్యంలో ఆ దేశ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అమెరికాకు డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల్‌తో కలిసి ఇస్లామిక్ రిపబ్లిక్‌పై దాడులు చేస్తే 'అమెరికాకు కోలుకోలేని నష్టం' జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఇరాన్ లొంగిపోయే ప్రసక్తే లేదని ఖమేనీ స్పష్టం చేశారు. ఇరాన్‌ను కాపాడుకునేందుకు తమ సైన్యం సిద్ధంగా ఉ ందన్నారు. అంతేకాదు ఈ విషయంలో ఇరాన్ జాతి అంతా ఐక్యంగా ఉందని పేర్కొన్నారు. ఇరాన్‌కు చెందిన జాతీయ టెలివిజన్ యాంకర్ - ఖమేనీ స్టిల్ ఇమేజ్ పెట్టుకుని ఆయన ప్రకటనలను చాలా బిగ్గరగా చదివి వినిపించారు. అయితే స్వయంగా ఖమేనీ వచ్చి ఎందుకు మాట్లాడలేదో



తెలియడం లేదు. ఇజ్రాయెల్ శుక్రవారం దాడులు ప్రారంభించిన తరువాత 86 ఏళ్ల ఖమేనీ ఒకసారి కనిపించారు. కానీ ఆ తరువాత ఆయన ఎవరికీ కనిపించకుండా రహస్యంగా ఉన్నారు.

**బంకర్‌లో దాక్కున్నారా**

ఇరాన్ సుప్రీం లీడర్ రహస్య బంకర్‌లో తలదాచుకున్నారని, ఆయన ఆచూకీ తమకు తెలుసని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్న కొద్ది సేపటికే ఎక్స్‌లో ఖమేనీ ఓ పోస్ట్ పెట్టారు. అందులో అమెరికా బెదిరింపులకు ఇరాన్ లొంగిపోదని స్పష్టం చేశారు.

**మధ్యప్రాచ్యంలో సంక్షోభం**

ఇరాన్ అణు కార్యక్రమాన్ని తుడిచిపెట్టడానికి ఇజ్రాయెల్ సైనిక చర్య చేపట్టి, నిరంతరంగా దాడులు చేస్తోంది. అయితే ఇప్పటి వరకు అమెరికా ఈ దాడుల్లో ప్రత్యక్షంగా పాల్గొనలేదు. కానీ ట్రంప్ తన సహనం నశిస్తోందని అన్నారు. ఖమేనీ ఎక్కడ దాక్కున్నారో తమకు తెలుసని, కానీ ప్రస్తుతానికి అతనిని చంపమని పేర్కొన్నారు. అయితే ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని హెచ్చరించారు. లేకుంటే సైనిక చర్య తప్పదనే సంకేతాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఖమేనీ తాజా ప్రకటన చేశారు.

**6 రోజులుగా దాడులు, ప్రతిదాడులు**

ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య గత ఆరు రోజులుగా దాడులు, ప్రతిదాడులు జరుగుతున్నాయి. ఇరుదేశాలు భారీ ఎత్తున క్షిపణులను ప్రయోగిస్తున్నాయి. ఈ దాడుల్లో ఇప్పటి వరకు సుమారుగా 600 మంది మరణించారు. ఇందులో ఇరాన్‌కు చెందిన వారే 585 మంది వరకు ఉన్నారని సమాచారం.



## ఫోన్ ట్యాపింగ్ జరిగిందనేది వాస్తవం

**మొదటి పేజీ తరువాయి...**

పేర్కొన్నారు. తన ఫోన్, తన భర్త ఫోన్‌తో పాటు తనకు దగ్గరివాళ్లవి కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. ఇది జరిగినట్లు స్వయంగా వైవీ సుబ్బారెడ్డి నిర్ధారించారని తెలిపారు. ఇందుకు సంబంధించి ఆనాడు ట్యాపింగ్ జరిగిన ఆడియో ఒకటి తనకు వినిపించారని చెప్పారు. ఈ విషయంలో విచారణకు ఎక్కడికి రమ్మని చెప్పినా వస్తానని స్పష్టం చేశారు. విశాఖలో షర్మిల మీడియాతో మాట్లాడారు. 'బైబిల్‌పై ప్రమాణం చేసి చెబుతున్నా ఫోన్ ట్యాపింగ్ పచ్చి నిజం. ఈ విషయంలో రేవంత్, చంద్రబాబు విచారణ వేగవంతం చేయాలి. ఆనాడు జగన్, కేసీఆర్ మధ్య సంబంధం చూసి రక్త సంబంధం కూడా చిన్నబోయింది. తెలంగాణలో నన్ను రాజకీయంగా, ఆర్థికంగా అణగదొక్కేందుకే ఇద్దరి స్కెచ్ ఫోన్ ట్యాపింగ్. ఆనాడు కేసీఆర్, జగన్ మధ్య మంచి అవినాభావ సంబంధం ఉండేది. ఇద్దరు సీఎంలు కలిసి చేసిన జాయింట్ ఆపరేషనే ఫోన్ ట్యాపింగ్' అని షర్మిల వ్యాఖ్యానించారు. 'స్వయంగా నేను చెల్లెలైనా ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదనేదే కుట్ర పన్నారు. నా భవిష్యత్‌ను పాతిపెట్టాలని ఎన్నో చేశారు. అందులో భాగంగానే ఫోన్ ట్యాపింగ్. నాకు సపోర్ట్ చేసిన వాళ్లను బెదిరించారు. రాజకీయంగా వారిని రానివ్వలేదు. కేసీఆర్ కోసం నన్ను తొక్కిపెట్టాలని చూశారు. ఆనాడు ఉన్న ప్రభుత్వాలు ఇప్పుడు లేవు. నేను కేసు పెట్టాలనుకుంటే అప్పుడే పెట్టేదాన్ని. అమ్మకు ఇచ్చిన ఆస్తి విషయంలో కేసు వేసినప్పుడే నేను కేసు వేసేదాన్ని. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఫోన్ ట్యాపింగ్ విషయంలో దర్యాప్తు ముమ్మరం చేయాలి' అని షర్మిల కోరారు.

## ఉగ్రవాదానికి మద్దతిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు

**మొదటి పేజీ తరువాయి...**

బహిరంగంగా సమర్థించే దేశాలు తగిన మూల్యం చెల్లించుకుంటాయని హెచ్చరించారు. ఏప్రిల్‌లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మానవత్వంపై జరిగిన దాడిగా మోదీ అభివర్ణించారు. ఉగ్రవాదంపై ద్వంద్వ ప్రమాణాలకు చోటు ఉ ండకూడదన్నారు. ఉగ్రవాదం మానవాళికి శత్రువు. ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టే అన్ని దేశాలు దీన్ని వ్యతిరేకించాలి. ప్రపంచ శాంతి, శ్రేయస్సు కోసం మన ఆలోచనలు, విధానాలు స్పష్టంగా ఉండాలి. ఏదైనా దేశం ఉగ్రవాదానికి మద్దతిస్తే అందుకు ఆ దేశం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మోదీ పేర్కొన్నారు. గ్లోబల్ సౌత్ దేశాలు అనిశ్చితి, సంఘర్షణలతో ఎక్కువగా బాధపడుతున్నాయని మోదీ వ్యాఖ్యానించారు. ఆహారం, ఇంధనం, ఎరువులు, ఆర్థిక సంక్షోభాలతో ముందుగా దెబ్బతినేది వారేనన్నారు. గ్లోబల్ సౌత్‌లో నెలకొన్న ఆందోళనలు, ప్రాధాన్యతలను ప్రపంచ వేదికపై లేవనెత్తడాన్ని భారత్ తన బాధ్యతగా భావిస్తోందన్నారు. ఇక, ప్రధాని డీప్‌ఫేక్ గురించి కూడా మాట్లాడారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషయమన్న మోదీ.. ఏఐ జనరేటెడ్ కంటెంట్‌పై వాటర్ మార్కింగ్ లేదా



స్పష్టమైన గుర్తు ఉండాలన్నారు. ఈ శతాబ్దంలో సాంకేతికతపై పరస్పర సహకారం అవసరమన్నారు. కృత్రిమ మేధస్సు చుట్టూ ఉన్న ఆందోళనలను పరిష్కరించి, ఆవిష్కరణలు ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పర్యటన నేపథ్యంలో మోదీ కెనడా ప్రధాని మార్క్ కార్నీ, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో సహా పలువురు ప్రపంచ నాయకులను కలిశారు. మూడు దేశాల పర్యటనలో భాగంగా ప్రధాని ఐరోపాలోని క్రొయేషియాకు వెళ్లనున్నారు. ఆ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి.

## ఇండోనేషియాలో బద్దలైన అగ్నిపర్వతం


**మొదటి పేజీ తరువాయి...**

పేర్కొన్నారు. దీంతో భారత్, సింగపూర్, ఆస్ట్రేలియా వంటి దేశాల నుంచి బాలికి వచ్చే పలు అంతర్జాతీయ విమానాలను రద్దు చేసినట్టు తెలిపారు. అగ్నిపర్వతం విస్ఫోటనం కారణంగా ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని తూర్పు ఇండోనేషియా లోని నుసా టెంగారా ప్రావిన్స్ లోని విమానాశ్రయాన్ని మూసివేసినట్టు వెల్లడించారు. తూర్పు నుసా టెంగారా ప్రావిన్స్ లోని లెవోటోబి లకిలకి పర్వతం మంగళవారం విస్ఫోటనం చెందడంతో దాదాపు 11 కిమీ ఎత్తులో బూడిద ఎగసిపడినట్టు వోల్కనాలజీ అండ్ జియోలాజికల్ హజార్డ్ మిటిగేషన్ అధికారులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం అగ్నిపర్వతంలో మళ్లీ విస్ఫోటనం సంభవించడంతో 1 కిమీ ఎత్తులో దట్టమైన బూడిద ఎగసిపడుతున్నట్టు తెలిపారు. ఈ విస్ఫోటనం కారణంగా అగ్నిపర్వతం సమీప గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు స్థానిక విపత్తు నిర్వహణ సంస్థ అధికారి అవీ హల్లన్ తెలిపారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు ధరించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చివరిసారిగా ఈ ఏడాది మేలో లకిలకి పర్వతం పలుమార్లు బద్దలయ్యిందని తెలిపారు.

# ఇరాన్‌లోని న్యూక్లియర్ సైట్లపై ఇజ్రాయెల్ దాడి

**మొదటి పేజీ తరువాయి...**

ఇరాన్ అణు కార్యక్రమం కోసం సెంట్రీఫ్యూజ్‌లోని కీలక భాగాలను తయారు చేస్తున్న రెండు ప్రదేశాలపై బుధవారం ఇజ్రాయెల్ దాడులు చేసింది. ఇరాన్ రాజధాని తెహ్రాన్ శివార్లలో ఉండే కరజ్ నగరంలోని రెండు భవనాలపై ఇజ్రాయెల్ వాయుసేన బాంబుల వర్షాన్ని కురిపించింది. దీంతో ఆ రెండు భవనాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈవివరాలను ధ్రువీకరిస్తూ 'అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ' 'ఎక్స్' వేదికగా బుధవారం ఒక పోస్ట్ చేసింది.



**తెహ్రాన్‌లోని ఆ భవనంపైనా ఎటాక్**

"కరజ్ సిటీలోని టెసా కరజ్ వర్క్‌షాప్, తెహ్రాన్ రీసెర్చ్ సెంటర్‌లపై ఇజ్రాయెల్ దాడి చేసిందని మేం గుర్తించాం. జాయింట్ కాంప్రెహెన్సివ్ ప్లాన్ ఆఫ్ యాక్షన్(%జీబూూూ%)లో భాగంగా గతంలో ఈ రెండు కేంద్రాలను ఐఏఈఏ పర్యవేక్షించేది. 2015లో ఇరాన్ - ప్రపంచదేశాల మధ్య జరిగిన అణు ఒప్పందంలో భాగంగా %జీబూూూ% పర్యవేక్షణా కార్యక్రమం అప్పట్లో అమలయ్యేది" అని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ వెల్లడించింది. అత్యాధునిక సెంట్రీఫ్యూజ్ రోటార్ల తయారీ, టెస్టింగ్ చేస్తున్న తెహ్రాన్‌లోని మరో భవనంపైనా ఇజ్రాయెల్ దాడి చేసిందని ఐఏఈఏ తెలిపింది. చాలాపెద్ద కసరత్తుతో యురేనియాన్ని శుద్ధి చేసి న్యూక్లియర్ రియాక్టర్లకు అవసరమైన ఇంధనాన్ని ఉత్పత్తి చేస్తారు. ఈ ప్రక్రియలో సెంట్రీఫ్యూజ్‌లు ప్రధాన పాత్ర పోషిస్తాయి. యురేనియం శుద్ధి ప్రక్రియ పతాక స్థాయికి చేరిన తర్వాత, అణ్వాయుధాలను తయారు చేసే క్రమంలోనూ సెంట్రీఫ్యూజ్‌లను పెద్దసంఖ్యలో వినియోగిస్తారు.

**'నతంజ్'లో యురేనియం అణువుల డేంజర్ బెల్స్**

జూన్ 13న ఇరాన్‌లోని యురేనియం శుద్ధి కర్మాగారాలపై ఇజ్రాయెల్ జరిపిన దాడులకు సంబంధించి మంగళవారం రోజు కూడా ఐఏఈఏ ఒక ప్రకటనను విడుదల చేసింది. గత శుక్రవారం జరిగిన దాడుల్లో ఇరాన్‌లోని నతంజ్‌లో ఉన్న యురేనియం శుద్ధి కర్మాగారపు అండర్ గ్రౌండ్ హాల్స్ దెబ్బతిన్నాయని గుర్తించినట్లు వెల్లడించింది. నతంజ్ పరిసర ప్రాంతాల్లో రేడియేషన్ స్థాయిలు ప్రస్తుతానికి సాధారణ స్థాయిలోనే ఉన్నాయని స్పష్టం చేసింది. పరిసరాల్లోని ప్రజలు, పర్యావరణంపై ప్రభావం చూపేంత తీవ్రంగా అక్కడ రేడియేషన్ లేదని ఐఏఈఏ తేల్చి చెప్పింది. అయితే నతంజ్ యురేనియం శుద్ధి కర్మాగారం లోపల రేడియోలాజికల్, రసాయన కాలుష్యం జరిగి ఉండొచ్చనే ఆందోళనను వ్యక్తం చేసింది. యురేనియం హెక్సా ఫ్లోరైడ్ వంటి ప్రమాదకర యురేనియం అణువులు గాల్లో కలిసిపోయి ఉండొచ్చని, వాటిని మనుషులు పీలిస్తే తీవ్ర ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని హెచ్చరించింది. నతంజ్ యురేనియం శుద్ధి కర్మాగారపు హైరెజెల్యూషన్ శాటిలైట్ ఫొటోలను విశ్లేషించాక ఈ అంచనాలకు వచ్చినట్లు అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ తెలిపింది. ఇస్ఫాహన్, ఫోర్డోలలో ఉన్న యురేనియం శుద్ధి కర్మాగారాల స్థితిగతుల్లో ప్రస్తుతానికి మార్పేం లేదని 'ఎక్స్' వేదికగా చేసిన పోస్ట్‌లో పేర్కొంది.




## రూ.3 వేలకే ఫాస్టాగ్ పాస్

**మొదటి పేజీ తరువాయి...**

ప్రత్యేకమైన లింక్ యాక్టివేట్ అవుతుందని గడ్కరీ తెలిపారు. దాని ద్వారానే ఫాస్టాగ్ వార్షిక పాస్‌ల యాక్టివేషన్, రెన్యూవల్ చేయించుకోవచ్చన్నారు.

200 వాహన ట్రిప్పులు - ఏడాది వ్యవధి

ఫాస్టాగ్ వార్షిక పాస్ అనేది యాక్టివేట్ చేసుకున్న తేదీ నుంచి ఏడాది పాటు పనిచేస్తుంది. ఈ వ్యవధిలో దేశంలోని అన్ని జాతీయ రహదారులపై గరిష్ఠంగా 200 వాహన ట్రిప్పులు ప్రయాణించొచ్చు. 200 వాహన ట్రిప్పులు, ఏడాది వ్యవధి.. ఈ రెండింటిలో ఏది ముందు వస్తే అప్పటితో ఫాస్టాగ్ వార్షిక పాస్ చెల్లుబాటు గడువు ముగుస్తుంది. ఆ తర్వాత మళ్లీ రూ.3వేల ఫీజును చెల్లించి, దాన్ని రెన్యూవల్ చేయించుకోవాలి.

**నాన్ కమర్షియల్ ప్రైవేటు వాహనాల కోసమే**

కార్లు, జీపులు, వ్యాన్లు వంటి నాన్ కమర్షియల్ ప్రైవేటు వాహనాల కోసమే ఫాస్టాగ్ వార్షిక పాస్‌ను కేంద్ర రోడ్డు రవాణా శాఖ అందుబాటులోకి తీసుకొచ్చింది.

**సమయం ఆదా చేయాలంటే ఈ పాస్ తీసుకోండి**

హైవేలపై సగటున ప్రతీ 60 కి.మీ పరిధిలో ఒక టోల్ ప్లాజా ఉంటుంది. ఆయా చోట్ల ఆగకుండా నిరాటంకంగా ప్రయాణాలు సాగించాలని భావించే వారికి ఫాస్టాగ్ వార్షిక పాస్ ప్రయోజనకరంగా ఉంటుంది. నిత్యం హైవేలపై రాకపోకలు సాగించే వారు దీన్ని ఎంపిక చేసుకోవచ్చు. ఫలితంగా ఎంతో విలువైన సమయం ఆదా అవుతుంది. పదేపదే టోల్ ప్లాజాల వద్ద ఆగి, వాహన లైన్లలో ఉండి చెల్లింపులు జరపాల్సిన అవసరం ఉండదు. సింగిల్ పేమెంట్‌తో ఫాస్టాగ్ వార్షిక పాస్‌ను తీసుకుంటే, ఏడాదంతా టోల్ ప్లాజాల వద్ద ఆగి చెల్లింపులు జరపాల్సిన అవసరం తప్పుతుంది. వార్షిక పాస్‌ల జారీ ద్వారా టోల్ ప్లాజాల వద్ద వాహన క్యూలైన్లను చాలావరకు తగ్గించొచ్చని కేంద్ర రవాణా శాఖ భావిస్తోంది.

**నెలవారీ ఫాస్టాగ్ పాస్ ఛార్జీలతో పోలిస్తే రూ.1,080 ఆదా**

హైవేలపై నిత్యం రాకపోకలు సాగించే ఎంతోమంది ప్రస్తుతానికి నెలవారీ ఫాస్టాగ్ పాస్‌లను తీసుకుంటున్నారు. ఇంటి చిరునామా వెరిఫికేషన్, అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించి ఈ పాస్‌లను పొందుతున్నారు. నెలవారీ ఫాస్టాగ్ పాస్ ధర ప్రస్తుతం రూ.340గా ఉంది. అంటే సంవత్సరానికి దాదాపు రూ.4,080 దాకా ఖర్చవుతుంది. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి రానున్న వార్షిక ఫాస్టాగ్ పాస్ ధర కేవలం రూ.3వేలే. దీన్ని వాహనదారులు తీసుకుంటే దాదాపు రూ.1,080 దాకా ఆదా అవుతుంది. దీంతోపాటు ఏడాదంతా హైవేలపై నిరాటంకంగా రాకపోకలు సాగించొచ్చు. డబ్బుకు డబ్బు, సమయానికి సమయం ఆదా అవుతాయి. దీన్ని వాహనదారులకు లభిస్తున్న లక్కీ ఛాన్స్‌గా పరిశీలకులు అభివర్ణిస్తున్నారు.

**ప్రైవేటు వాహనాల క్యూను తగ్గించడమే లక్ష్యం**

2023-2024 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని టోల్ ప్లాజాల నుంచి రూ.55వేల కోట్ల రాబడి వచ్చింది. ఇందులో ప్రైవేటు కార్ల వాటా కేవలం రూ.8వేల కోట్లే. ఏటా టోల్ ప్లాజాల మీదుగా 53 శాతం మేర రాకపోకలు సాగించేది కార్లే. అయినప్పటికీ వాటి నుంచి 21 శాతమే రాబడి లభిస్తోంది. రోజూ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య టోల్ ప్లాజాలకు పోటెత్తుతున్న వాహనాల్లో 60 శాతం ప్రైవేటు వాహనాలే ఉంటున్నాయి. ఇక ఇదే సమయంలో వాణిజ్య వాహనాలు రాత్రి, పగలు అనే తేడా లేకుండా రోజంతా రాకపోకలు సాగిస్తూనే ఉంటాయి. అందుకే ప్రైవేటు వాహనాలకు ఫాస్టాగ్ ఆధారిత వార్షిక పాస్‌లను జారీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. తద్వారా వాటి వల్ల టోల్ ప్లాజాల్లో ఏర్పడుతున్న క్యూ లైన్లను తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## కేంద్రమంత్రి ఖట్టర్‌తో కిషన్ రెడ్డి భేటీ

**మొదటి పేజీ తరువాయి...**



డీపీఆర్‌ను మంత్రిత్వశాఖ అధికారులు పరిశీలిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డీపీఆర్‌లో కేంద్ర ప్రభుత్వం చేసిన సూచనలను పరిగణనలోకి తీసుకుని ఈ డీపీఆర్ రూపొందించి ఉంటారని ఖట్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాభివృద్ధికి కేంద్రం నిరంతరం సహకారం అందిస్తుందని ఆయన వెల్లడించారు.

## బనకచర్లపై కేంద్రానికి ఫిర్యాదు

**మొదటి పేజీ తరువాయి...**

ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభ్యంతరాలను తెలుపుతామని స్పష్టం చేశారు. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులకు పెద్ద దెబ్బ అని తెలిపారు. ఈ ప్రాజెక్టును పరిశీలించడం అంటే రాష్ట్ర హక్కులను కాలరాయడమే అని అన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును తిరస్కరించాలని కేంద్రానికి స్పష్టంగా చెప్పామని వెల్లడించారు. గోదావరి ట్రిబ్యునల్ అవార్డును బనకచర్ల ప్రాజెక్టు ఉల్లంఘిస్తుందని.. తెలంగాణకు అనుకూలమైన ఇచ్చంపల్లిని ఎపి వ్యతిరేకించిదని మండిపడ్డారు. అత్యవసరంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. తెలంగాణ వాటా 968 టిఎంసిలలో కట్టుకొనే ప్రాజెక్టులను ఎపి వ్యతిరేకించిందని.. బనకచర్ల వల్ల మన వాటా జలాలకు కూడ భవిష్యత్తులో ఎదురుదెబ్బ తగులుతుందని అన్నారు. పూర్తయిన ప్రాజెక్టులకు అధిక కేటాయింపులను భవిష్యత్తులో ఎపి అడుగుతుందని పేర్కొన్నారు. దీనిపై కేంద్రానికి జనవరి 22న అభ్యంతరాలను చెప్పామన్నారు. అయితే ఎపి నుంచి డిపిఆర్ అందలేదని కేంద్రం సమాధానం ఇచ్చిందని తెలిపారు.

# నిస్వార్థ అధికారిగా డి. బాలయ్యకు పేరు

## ఉద్యోగ విరమణ పొందిన బాలయ్యకు ఘన సన్మానం


సెలెక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా పదవీ విరమణ పొందిన డి. బాలయ్య ను సన్మానిస్తున్న మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, విశ్రాంత జోనల్ కమిషనర్ బి వి గంగాధర్ రెడ్డి తదితరులు


డి బాలయ్యను సన్మానిస్తున్న ఆయన సోదరులు


డి బాలయ్య ను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ కు చెందిన విశ్రాంత ఉద్యోగులు


రాజేంద్రనగర్ మున్సిపాలిటీలో సానిటరీ సూపర్వైజర్ గా పనిచేసి నకిరేకల్ లో సెలెక్షన్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ గా పదవి విరమణ చేసిన డి బాలయ్యకు సన్మానం చేస్తున్న పాత్రికేయులు మేకల దామోదర్ రెడ్డి, అప్పారెడ్డిగూడెం భీమయ్య లు


బాలయ్యకు సన్మానం చేస్తున్న ఆత్మీయులు


బాలయ్యను సన్మానిస్తున్న యాదమ్మ యాదవ్

రాజేంద్రనగర్, జూన్ 18(ప్రభాత ఉదయం) : 33సంవత్సరాల ఉద్యోగ జీవితంలో మచ్చలేని అధికారిగా పేరు తెచ్చుకున్న సెలక్షన్ గ్రేడ్ కమిషనర్ డి.బాలయ్య అభినందనీయుడని మూసీ రివర్ ఫ్రంట్ డవలప్మెంట్ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, విశ్రాంత జోనల్ కమిషనర్ బి.వి గంగాధర్ రెడ్డి లు అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీలో సెలక్షన్ గ్రేడ్ కమిషనర్ గా పనిచేస్తు పదవీ విరమణ పొందిన రాజేంద్రనగర్ నివాసి డి.బాలయ్య ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్ ఎస్వీఎం గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జీహెచ్ఎంసీలో ఉన్నత స్థాయి ఉ ద్యోగులుగా పనిచేస్తున్న రఘు ప్రసాద్, వెంకన్న, శంకరయ్య. కె. రవి కుమార్, డి.ప్రదీప్ కుమార్, అంజనేయులు, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. సెలక్షన్ గ్రేడ్ కమిషనర్ గా పనిచేసిన బాలయ్య నేటికి సైతం సాదరణ జీవితాన్ని గడిపుతు నీతి నిజాయితిగా జీవిస్తున్నారన్నారని సోలిపేట శ్రీనివాస్ రెడ్డి, బి వి గంగాధర్ రెడ్డి, శంకరయ్య, రఘు ప్రసాద్ లు తెలిపారు. ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విలసిల్లాలని భగవంతుణ్ని ప్రార్థిసు బిన్నామన్నారు. కార్యక్రమంలో బాలయ్య సోదరులు, వారి కుటుంబ సభ్యులు, జీహెచ్ఎంసీ ఉద్యోగులు, రాజేంద్రనగర్ పుర ప్రముఖులు పాల్గొన్నారు.



అంటు వ్యాధులపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### సీనియర్ ఎంతమాలజిస్ట్ శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్‌లు

బుద్వేల్, జూన్ 18(ప్రభాత ఉదయం): దోమల నివారణ, సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై బుధవారం బుద్వేల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్, జీహెచ్ఎంసీ సీనియర్ ఎంటమాలజీస్ట్ నామాల శ్రీనివాస్, ఏఈ ఉదయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఝాన్సీరాణి లు అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోడ్లపై, ఇళ్ల పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యమే మహా భాగ్యమని సూచించారు. ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలన్నారు.

## మూసి తీర ప్రాంతంలో రోడ్ల నిర్మాణం

### బాటిల్ నెక్ లకు చెక్... ట్రాఫిక్ జామ్ కు మోక్షం





రాజేంద్రనగర్, జూన్ 18(ప్రభాత ఉదయం) అత్తాపూర్ డివిజన్ పరిధిలోని మూసీ నది తీర ప్రాంతంలోని బస్తీలు, కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం , ప్యాచ్ వర్క్‌ను పూర్తిచేసే కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి అధికారులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. ఇందుకోసం తాజాగా 30 లక్షల రూపాయలను కేటాయించారు. దీంతోపాటు మూసినది తీరం వెంబడి బాటిల్ నెక్ రోడ్లను వెడల్పు చేసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా ఏర్పాటు చేస్తున్నారు. అత్తాపూర్ డివిజన్ సోమిరెడ్డి నగర్ మూసీ నది వద్ద సి సి రోడ్డు నిర్మాణ పనులను అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఎం సంగీత గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మోహన్ రాయ్, కొమురయ్య , జయానంద్ రెడ్డి, సామాజిక కార్యకర్త మధు తదితరులు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేందర్ గౌడ్, ఏ ఈ రాజేందర్ ఈ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. బాపు ఘాట్ నుంచి అత్తాపూర్ వెళ్లే మార్గంలో మూసీ నది తీరంలో ఉన్న బాటిల్ నెక్ ఇరుకైన రహదారులను వెడల్పు చేసే కార్యక్రమానికి కూడా చర్యలు చేపడుతున్నారు. మూసి నది తీర ప్రాంతంలో రోడ్ల నిర్మాణం చేపట్టడం పట్ల అత్తాపూర్ లక్ష్మీరాం హరన్ అపార్ట్మెంట్ వెళితే రా అసోసియేషన్ అధ్యక్షులు శీలం సాయి రెడ్డి, లక్ష్మీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వజ్రలింగం జిహెచ్ఎంసి అధికారులకు కార్పొరేటర్ సంగీతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## అభివృద్ధి నిరంతర ప్రక్రియ

బండ్లగూడ, జూన్ 18(ప్రభాత ఉదయం) బండ్లగూడ మున్సిపాల్ కార్పొరేషన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.బండ్లగూడ మున్సిపాల్ కార్పొరేషన్లో రూ. 7కోట్ల 45 లక్షలతో 12 ,17, 18, 19, , 20 వ వార్డు లలో %ఎణజజ% రోడ్ లు , %ఖ+ణ% పనులకు ఆయన శకుస్థాపనలు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతు...అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బండ్లగూడ మున్సిపాల్ కార్పొరేషన్అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. ఇది వరకు కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. వచ్చే నాలుగేళ్లలో మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తామన్నారు...



## పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

రాజేంద్రనగర్, జూన్ 18(ప్రభాత ఉదయం) పర్యావరణ పరిరక్షణలో సమాజంలోని ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బిజెపి నాయకులు కోరారు. బుధవారం అత్తాపూర్ డివిజన్ చెట్లు నాటుట కార్యక్రమం నిర్వహించారు.మన భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు అమ్మకు ఒక చెట్టు అనే నినాదంతో కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలోబిజెపి చేవెళ్ల పార్లమెంటు కన్వీనర్ మల్లారెడ్డి ,జిల్లా సెక్రెటరీ కొమరయ్య, అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత గౌరీశంకర్ ,విజయ్ కుమార్, కిరణ్ చారి, జయానంద రెడ్డి, ఆర్ జగన్, జి రాజు, పి వెంకట్ రెడ్డి, శశికాంత్ శర్మ, విజయ, స్వామి, నరేశ్, గురుప్రీత్, యాదగిరిరెడ్డి ,ప్రవీణ్, రాంబాబు, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు

## అనారోగ్యం కారణంగా శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన బట్టు నరసింహ మృతి



బుద్వేల్, జూన్ 18(ప్రభాత ఉదయం) : శివరాంపల్లి వీకర్ సెక్షన్ కాలనీ కి చెందిన పాస్టర్ బట్టు శ్రీకాంత్ తండ్రి బట్టు నరసింహ (75) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన సమాధి కార్యక్రమాలు శివరాంపల్లిలో నిర్వహించారు. బట్టు నరసింహ కు ముగ్గురు సంతానం. ఆయన భార్య బట్టు స్వరూప 2024 డిసెంబర్ లో దేవుని లో నిద్రించారు. బుదవారం సాయంత్రం జరిగిన బట్టు నరసింహ సమాధి కార్యక్రమాలలో రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రధాన కార్యదర్శి రెవరెండ్ ఈ మనోహరం, ఉపాధ్యక్షులు రెవరెండ్ సీ హెచ్ సునీల్ సామ్యూల్, కమిటీ సభ్యులు రెవరెండ్ పాల్ దేవరాజ్, రెవరెండ్ ఆనంద్ పాల్, సిస్టర్ పద్మ ఇశ్రాయేల్ తో పాటు స్థానిక నాయకులు డి. రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

### తల్లి వందనం కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్




మొక్కలు నాటుతున్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, డివిజన్ బిజెపి అధ్యక్షులు పసుపుల సందీప్ ముదిరాజ్

రాజేంద్రనగర్,జూన్18(ప్రభాత ఉదయం) భారతీయ జనతా పార్టీ తరపున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ అన్నారు.రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తల్లి వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా శివరాంపల్లిలో హనుమాన్ దేవాలయం,అరాంఘర్ దగ్గర మొక్కలు నాటే కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వై.శ్రీధర్ మాట్లాడుతూ...తల్లి వందనం కార్యక్రమంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా చేయాలన్నారు.ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటి పరిరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు.మొక్కను పెంచితే పెరిగి పెద్దవై మనకు ఆక్సిజన్ ఇస్తాయన్నారు.మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు మేలు చేసిన వారమవుతామని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.సకల ప్రాణ కోటి జీవించటానికి అవసరమైన గాలి,నీరు,ఆహారం, మంచి వాతావరణం లభించటానికి చిత్తశుద్ధితో ప్రతి ఒక్కరు కృషి చేయాలని వై.శ్రీధర్ సూచించారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణ కాలుష్యం కాకుండా అరికట్టవచ్చు అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు బొక్క బాల్ రెడ్డి,సత్యనారాయణ ముదిరాజ్,హరి కిషన్ జి,సోల్కర్ రెడ్డి,ఎన్.జగన్,శ్రీకాంత్ రెడ్డి,కోరని క్రాంతి,బాబు రావు,బండారి బాలకృష్ణ,రజిని కాంత్,మల్లేష్ చారి,వెంకటేష్,సురేందర్,తిరుమలేష్,రాకేష్ గౌడ్,యాదయ్య,కవిత,రమాకాంత్,గణేష్,తుంగ ఇంద్ర రెడ్డి,సరిత రెడ్డి,రాజశేఖరెడ్డి,పవన్,శ్రీనివాస్ రెడ్డి,పి వంశీ,రాజు నాయక్ నాయకులు పాల్గొన్నారు.



ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ జి. నరేంద్ర కుమార్, డాక్టర్ పి చంద్రశేఖర తదితరులు

## ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

బుద్వేల్, జూన్ 18 (ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని ఎన్ఐఆర్డీపీఆర్ లో బుధవారం ప్రపంచ గ్రామీణాభివృద్ధి దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఎన్ఐఆర్డీపీఆర్ లో జరుగుతున్న ఆసియా, పసిఫిక్ దేశాల గ్రామీణాభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న పలు దేశాల ప్రతినిధుల సమక్షంలో ఎన్ఐఆర్డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్రకుమార్ ఈ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అనిల్ కె గుప్తా ఆసియా, పసిఫిక్ ఇం టిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సెంటర్ (సిర్ డాప్) డీజీ డాక్టర్ పి.చంద్రశేఖర తదితరులు పాల్గొన్నారు. ఇండోనేషియా, శ్రీలంక, మలేషియా, వియాత్నం, లావో పీడీఆర్, మయన్మార్, థాయ్లాండ్, ఫిజి, ఫిలిప్పీన్స్, బంగ్లాదేశ్ భారత్ కు చెందిన గ్రామీణాభివృద్ధి నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామీణాభివృద్ధితోనే ప్రపంచ అభివృద్ధి సాధ్యమని సూచించారు. గ్రామ సీమలు బాగుపడాలంటే మెరుగైన ప్రణాళికలు అవసరం అని నొక్కి చెప్పారు.




# తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

### కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
### సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్న ఎన్ఎస్ యు ఐ



కూకట్‌పల్లి, జూన్ 18 (ప్రభాత ఉదయం) తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో నీళ్ళు, నిధులు, నియామకాలు అనే ఆకాంక్షతో ఏ విధంగా అయితే పోరాడి తెలంగాణ తెచ్చుకున్నామో, అదే తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు అడుగులు వేసేలా నేడు ప్రజా ప్రభుత్వం కొనసాగుతుంది. అందుకు ఉదాహరణనే నేడు విద్యా వ్యవస్థను బాగు చేసేందుకు కంకణం కట్టుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నెలకొల్పి బడుగు, బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నందుకు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల తరపున సీఎం రేవంత్ రెడ్డి, టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ టపాకులు పేలుస్తూ, స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్న ఎన్ ఎస్ యు ఐ విభాగానికి చెందిన జాతీయ కోఆర్డినేటర్ మన్నె జీవన్, తెలంగాణ రాష్ట్ర నాయకుడు గొల్ల జాన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ధన్, రాష్ట్ర కార్యదర్శి శివ కార్తిబాద్, జీవన్ రాథోడ్, నాయకులు పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ మాట్లాడుతూ బంగారు తెలంగాణగా మారుస్తామని ఆనాడు ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఏనాడు కూడా పేద విద్యార్థుల పక్షాన ఆలోచించలేదని, నేడు సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ గౌడ్ ఇద్దరు కూడా బడుగు, బలహీన వర్గాల పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించేందుకు కంకణం బద్దులైనారని అన్నారు. నాడు పిల్లలకు ఆహారం, కిట్స్ కూడా పంపిణీ చేయలేని ప్రభుత్వం, నేడు ప్రజా పాలనాలో భాగంగా సీఎం పేద పిల్లల కోసం 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను కేటాయించారు. ఎంతోమంది విద్యార్థుల ఆత్మబలిదానాల త్యాగంతోనే తెలంగాణ రాష్ట్ర సాధించాంమని, అదే నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి వారిగి సన్నబియ్యం, కిట్స్, బుక్స్ పంపిణీకి చర్యలు తీసుకుంటున్నారు. పాఠశాల విద్యార్థుల తరపున ఎన్ఎస్ యుఐ ఆధ్వర్యంలో సీఎం, టీ పీసీసీ అధ్యక్షుడి కి ధన్యవాదాలు తెలిపారు.



మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు సన్మానిస్తున్న గ్రామ నాయకులు

## భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారత్ చట్టం: తాసిల్దార్ వెంకటేశ్వర్లు

కొత్తకోట, జూన్ 18(ప్రభాత ఉదయం) రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్య పరిష్కరించడానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని కొత్తకోట మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో భూభారతి రైతు సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు హాజరైన సందర్భంగా గ్రామ నాయకులు శాలువా సత్కరించి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తాసిల్దార్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న రైతులు ఓ సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని వాటి రికార్డులను పరిశీలించి సరిదిద్దుతామన్నారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్య పరిష్కారానికి రెవెన్యూ అధికారుల బృందం గ్రామానికి రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రైతు పక్షపాతి అయిన సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ప్రజల వద్దకు పాలన కార్యక్రమాన్ని చేపట్టి భూభారతి ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించుటకై రెవిన్యూ శాఖను గ్రామానికి పంపించి రైతు సమస్యలు పరిష్కరించడం పై గ్రామ రైతులు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం రావడం గ్రామ ప్రజల అదృష్టంగా భావించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు , నాయకులు పాల్గొన్నారు.



గ్రామ సభలో మాట్లాడుతున్న తహసిల్దార్ వెంకటేశ్వర్లు



### కాంగ్రెస్, బిఆర్ఎస్, పార్టీల వల్లే
## కొత్తకోట అభివృద్ధి శూన్యం

### దేవరకద్ర బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ కొమ్ము భరత్ భూషణ్

కొత్తకోట, జూన్ 18(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణం అభివృద్ధి చెందకపోవడానికి కాంగ్రెస్, బి.ఆర్.యస్.పార్టీ లే ప్రధాన కారణమని దేవరకద్ర బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ కొమ్ము భరత్ భూషణ్ అన్నారు. బుధవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొమ్ము భరత్ భూషణ్ మాట్లాడుతూ...తక్కువ జనాభా,తక్కువ వైశాల్యం గల చిన్న,చిన్న మండల కేంద్రాల్లో 30, పడకల 50,పడకల ఆసుపత్రులను కలిగి ఉంటే ఎక్కువ జనాభా, ఎక్కువ వైశాల్యం కలిగిన కొత్తకోట మండల కేంద్రం లో మాత్రం ఆరు పడకల ఆసుపత్రి ఉందంటే దానికి కారకులు కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు సిగ్గుపడాలని అన్నారు. 2023లో 15వ ఫైనాన్సు కింద కేంద్ర భాజాపా ప్రభుత్వం 5 కోట్ల,75 లక్షలు తొ 30 పడకల ఆసుపత్రి కొరకు నిధులు మంజూరు చేస్తే ఎందుకు ప్రారంభించ లేదో ఈ రెండు పార్టీలు నిజాలను ప్రజలకు తెలుపాలని అన్నారు. విద్య, వైద్యానికి మొదటి ప్రాధాన్యత అంటున్న కాంగ్రెస్, విడుదలైన నిధులను ప్రారంభించక పోగా, కొత్తకోట పట్టణంలో సంవత్సరానికి 1200,నుండి 1300, మంది విద్యార్థినీ, విద్యార్థులు ఇంటర్ ఉత్తీర్ణత పొందుతుంటే, ఎందుకు డిగ్రీ కళాశాల మంజూరు చేయించలేకపోతున్నారో చెప్పాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న,చిన్న మండల కేంద్రాల్లో డిగ్రీ కళాశాలలు ఉన్న కొత్తకోట పట్టణంలో కళాశాల లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఏమి చేయలేదని ప్రజలు మీకు ఓట్లు వేసి గెలిపిస్తే. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనికి 16 నెలలు అవుతున్నా, మీ నిధుల్లోనుండి గాని మీ ప్రభుత్వం నిధుల నుండి గాని పట్టణానికి ఇప్పటివరకు ఒక్క రూపాయి విడుదల చేయించలేదని అన్నారు. కొత్తకోట పట్టణం అభివృద్ధి చెందాలంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పి బిజెపి పార్టీ నాయకులకే పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనపర్తి శ్రీనివాసరెడ్డి, చీర్ల నరసింహ, రాఘవేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, తిరుపతయ్య సాగర్, చిలుకటి చిన్న, జనంపల్లి ఏలియా, రవీందర్ రెడ్డి,సురేష్ గౌడ్, స్టార్ బాలు,తదితరులు పాల్గొన్నారు.

## దేశ చరిత్రలో అధికార దుర్వినియోగానికి పాల్పడింది కేసీఆర్ కుటుంబం

### తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించింది కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావులే
### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్‌పల్లి, జూన్ 18 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రాన్ని ప్రస్తుత పట్టించింది కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు లేనని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మండిపడ్డారు. బుధవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఫార్ములా ఈ-కార్ రేసులో అడ్డంగా బుక్కైన కేటీఆర్ ఇప్పుడు ఎన్నికేసులైనా పెట్టుకోండి, జైలుకైనా వెళ్లడానికి సిద్ధం అని కేటిఆర్ అంటున్నారు. ఏసీబీ అడిగే ప్రశ్నలకు జవాబు చెప్పలేక నీళ్లు నములుతున్నకేటీఆర్! ఫార్ములా రేసు పేరుతో కోట్లు దొబ్బినవ్, జైలుకు వెళ్లక తప్పదు. మీరు ఏమైనా స్వాతంత్ర్య సమరయోధుడివా కేటిఆర్? మీరు అవినీతి చేస్తే, కేసులు వస్తాయ్, ఇవి లొట్టపీసు కేసులు కావు. ఇప్పుడు బావ-బామ్మర్దులతో కలిసి లొట్టపీసు కేసులకు చుచ్చు పోసుకుంటున్నారు అని ధ్వజమెత్తారు. కేటిఆర్ పేరు ఇకపై లొట్టపీసు కేటిఆర్ గా పిలవాలి అన్నారు. ఫార్ములా ఈ కార్ రేస్ స్కాంలో నేను అడిగాకే అరవింద్ కుమార్ డబ్బులు ట్రాన్స్ఫర్ చేశారని కేటిఆర్ అంటున్నారు. విచారణకు వస్తే చుచ్చు పోసుకుంటున్నారు. ఏసీబీ అధికారులకు సెల్‌ఫోన్లు ఇచ్చి నిజాయితీ నిరూపించుకోవాలి అన్నారు. దోచుకుని దబాయిస్తామంటే కుదరదు కేటీఆర్, కాంగ్రెస్ పార్టీ లేకుంటే మీకు పుట్టగతులే ఉండేవి కావు, కాంగ్రెస్ చేసిన మేలును మరిచారు. తెలంగాణ ప్రజల ధనాన్ని దోచుకున్న దొంగలు మీరు. రేవంత్ రెడ్డి పై వేసిన కేసులన్నీ ఆయన ఒక్కడే ఎదుర్కొన్నాడు. ఇప్పుడు సన్యాసి పరిపాలన సాగిస్తున్నది రేవంత్ రెడ్డి అని కేటీఆర్ వ్యాక్యాలు చేస్తున్నారు. వాస్తవానికి అసలైన 'సన్యాసులు' కేసీఆర్, కేటిఆర్, హరీష్ రావులే అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గమైన చర్య, ఇతరుల హక్కులు హరించే ధైర్యం మీకు ఎవరు ఇచ్చారు? 15 రోజుల్లో 618 లీడర్ల ఫోన్లను ట్యాప్ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం..! ఇది ప్రజాస్వామ్యమా..? ఇది గోప్యత హక్కుల మీద దాడికాదా..? కేటీఆర్..ఇలాంటి చిల్లర పనులు చేయాలని ఆలోచన ఎలా వచ్చింది మీకు? అధికారంలో ఉండగా మీరు చేసింది అభివృద్ధి కాదు, ఓటమిని భయపడి రాజకీయ కుట్రలు. తెలంగాణ సమాజం మీ దుర్బుద్ధిని ఎప్పటికీ క్షమించదు. ఇప్పటికే ప్రజలు బుద్ధి చెప్పేశారు. ఇంకెన్ని పాపాలు బయట పడతాయో చూడాలి అన్నారు. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నోసార్లు చెప్పాడు కానీ అది అభివృద్ధి వైపు కాదు వీళ్ళు చేసిన అరాచకాల వైపు అని ఇప్పుడు అర్థమైంది. పదేళ్ల మీ అవినీతి, అరాచకాలు, దాడులు, దౌర్జన్యాలు, సెటిల్మెంట్లు ఒక ఎత్తైతే. పోలీస్ మాఫియా, ఫోన్ ట్యాపింగ్, బెదిరింపులు, అక్రమ కేసులు, బలవంతపు పార్టీ ఫండింగులు మరో ఎత్తు. అభివృద్ధిలో, ప్రజా సంపాదన సృష్టిలో ముందు వరసలో ఉండాల్సిన రాష్ట్రం ఈరోజు మీ వల్ల బజారులో నిలబడింది. నాటి రాచరిక వ్యవస్థలను తలదాన్నేలా కల్వకుంట్ల రాచరిక వ్యవస్థను ఏర్పాటు చేయడం మీ కుటుంబానికే సాధ్యమైంది. 2023 ఎన్నికలకు ముందు దాదాపు 650 మంది సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులు ఫోన్లు ట్యాప్ అయ్యాయి. ఫోన్లు ట్యాప్ చేసి ప్రతిపక్ష నేతలు మాత్రమే కాదు..సొంత పార్టీ మహిళల వ్యక్తిగత సంభాషణలు సైతం విన్నారు అని అన్నారు. దేశ చరిత్రలో మునుపెన్నడూ లేని అధికార దుర్వినియోగానికి కేసీఆర్ ఫ్యామిలీ పాల్పడినట్లుగా దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది అన్నారు. అలాగే కాంగ్రెస్ శ్రేణులు ఎవరైనా నేతలు మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు వచ్చినప్పుడు, కేవలం కాంగ్రెస్ కండువాలు మాత్రమే కప్పాలి అని, రామరాజు కాటన్, దేవాలయాల్లో కప్పే కండువాలు రాజకీయ వేదికపై పెట్టొద్దు అని మనది వందేళ్ల చరిత్ర ఉన్న కండువా దాన్ని మనం గౌరవించాలి అని మనపై జరుగుతున్నవి రాజకీయ దాడులే ప్రతి కార్యకర్త గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## హైదరాబాద్‌కి గూగుల్ గౌరవం

మొదటి పేజీ తరువాయి...

మారుస్తున్నాం అన్నారు. ఇక్కడి మహిళలు ధనిక పెట్టుబడిదారులకు పోటీదారులుగా మారుతున్నారు. ప్రభుత్వంలో నూతన ఆవిష్కరణలు, విధానాలు తీసుకొచ్చాం'అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో గూగుల్ మొదటి సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇది ప్రపంచంలో ఐదవది మాత్రమే అని తెలిపారు. గూగుల్ ప్రారంభించినప్పటి నుంచి ప్రపంచం మారిపోయిందని.. నేడు మన జీవితాలు పూర్తిగా డిజిటల్‌గా మారాయన్నారు. గోప్యత, భద్రత గురించి నేడు ఆందోళన చెందుతున్నామని తెలిపారు. మన ఆర్థిక వ్యవస్థ, మన ప్రభుత్వం, మన జీవితాలు డిజిటల్‌గా మారాయి. డిజిటల్ సురక్షితంగా ఉంటే, మనం మరింత అభివృద్ధి చెందుతామని చెప్పుకొచ్చారు. అధునాతన సైబర్ సెక్యూరిటీ, భద్రతా పరిష్కారాల కోసం గూగుల్ ఈ సైబర్ సెక్యూరిటీ హబ్‌ను ఉపయోగి స్తున్నందుకు గర్విస్తున్నట్లు తెలిపారు. ఇది నైపుణ్య అభివృద్ధిపై దృష్టి పెడుతుందన్నారు. ఉపాధిని సృష్టించడంతో పాటు దేశం సైబర్ భద్రతా సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. చెడు చేయవద్దన్నది గూగుల్ సంస్థ సిద్ధాంతమని.. ఈ విధానాన్ని తాను ఇష్టపడుతున్నట్లు తెలిపారు. గూగుల్‌లా, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మంచిని మాత్రమే చేస్తుందని నమ్ముతున్నానన్నారు. ఈ విధానం వల్ల ప్రయోజనాలు కొంత నెమ్మదిగా కనిపిస్తాయని.. అయితే మనం దీర్ఘకాలికంగా దృష్టిపెట్టి పనిచేయాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్థలు ఉత్తమ పెట్టుబడికి అనుకూల రాష్ట్రం కోసం శోధిస్తే దానికి సమాధానం తెలంగాణ అని వస్తుందన్నారు. సెర్చ్‌లో మొదటి లింక్ హైదరాబాద్ వస్తుందని సీఎం రేవంత్ అన్నారు.



## ఎంఏఎల్‌డి కళాశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

గద్వాల్ టౌన్, జూన్ 18,(ప్రభాత ఉదయం) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్డి ప్రభుత్వం జూనియర్ కళాశాల కోఎడ్యుకేషన్ ప్రభుత్వం బాలికల కళాశాల నందు పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఇటీవలే 900 పైగా ఫలితాలు సాధించిన ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతిని అందించి 991 మార్కులు సాధించిన విద్యార్థిని సంధ్యను శాలువా కప్పు ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే అనంతరం సంధ్యకు జిల్లా సీనియర్ నాయకులు జీ వేణుగోపాల్ 30వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ కళాశాలలో ప్రైవేట్ కార్పొరేటర్ కళాశాలకు దీటుగా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కళాశాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి నోడల్ ఆఫీసర్ హృదయ రాజ్,ప్రభుత్వ జూనియర్ కళాశాల మహిళ కళాశాల ప్రిన్సిపల్,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నానో యూరియాపై అవగాహన సదస్సు

### చింతలకుంట రైతు వేదిక, కేటీ దొడ్డి మండలం

చింతలకుంట, జూన్ 18: దేశవ్యాప్తంగా యూరియా వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, రైతులను శాస్త్రీయంగా నానో యూరియా వాడకం వైపు మళ్లించడమే లక్ష్యంగా ఈరోజు చింతలకుంట రైతు వేదిక, కేటీ దొడ్డి మండలంలో వ్యవసాయ విస్తరణ అధికారి భరత్ సింహా ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ మాట్లాడుతూ... రైతులకు నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. సాధారణ యూరియాతో పోలిస్తే నానో యూరియా తక్కువ పరిమాణంలో, అధిక ఫలితాలను ఇవ్వగలదు అనే విషయాన్ని ముఖ్యంగా హైలైట్ చేశారు. రైతులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని ఆసక్తి వ్యక్తం చేశారు.





## సర్వేయర్లు పూర్తి స్థాయిలో శిక్షణ పొంది లైసెన్సుడ్ సర్వేయర్లుగా రాణించాలి

జనగామ, జూన్ 18 (ప్రభాత ఉదయం): జిల్లా లోని జనగామ మండలం యశ్వంతపురం గ్రామంలోని క్రీస్తు జ్యోతి (సిజెఐటీ) ఇంజనీరింగ్ కళాశాలలో 26 మే 2025 నుండి 26 జులై 2025 వరకు 50 రోజుల పాటు నిర్వహిస్తున్న లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ శిబిరాన్ని డిప్యూటీ కలెక్టర్ సుహాసిని ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ మన్యంకొండ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేయర్లు రాణించాలంటే పూర్తిస్థాయిలో శిక్షణ వినియోగించు కుంటేనే సాధ్యమవుతుందన్నారు. సర్వేయర్ల కొరత ఉందని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని వినియోగించుకున్న వారు తప్పనిసరిగా రాణిస్తారని కలెక్టర్ తెలియజేశారు. ప్రభుత్వంలోనే రెవెన్యూ శాఖలో ఎల్ఆర్ఎస్ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ జియోగ్రఫీ సర్వీసెస్ జిఎస్ మ్యాపింగ్ వాటిలలో సర్వేయర్ల ఆవశ్యకత ఉన్నందున భవిష్యత్తు ఉజ్వలంగా కొనసాగుతుందన్నారు. ప్రైవేట్ పరంగా కూడా సర్వేయర్లకు మంచి అవకాశాలు వస్తాయన్నారు. థియరీ అనంతరం కళాశాల పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో సర్వేయర్స్ కు ప్రాక్టికల్స్ నిర్వహించడంతో కలెక్టర్ స్వయంగా ప్రాక్టికల్స్ నిర్వహిస్తున్న ప్రదేశాన్ని సందర్శించి సర్వే ను ప్రత్యక్షంగా పరిశీలించారు. కలెక్టర్ వెంట డిప్యూటీ కలెక్టర్ సుహాసిని సర్వే ఏడి మన్యంకొండ శాఖ సిబ్బంది సర్వేయర్లుగా శిక్షణ పొందుతున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిజిక్స్ జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ, జూన్ 18 (ప్రభాత ఉదయం): జిల్లాలోని మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ బాలుర కళాశాల జనగామలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన జూనియర్ ఫిజిక్స్ లెక్చరర్ పోస్ట్ కు దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డాక్టర్ విక్రమ్ కుమార్ నేడు ఒక ప్రకటన లో తెలిపారు. ఫిజిక్స్ సబ్జెక్టులో 50 శాతం మార్కులతో పీజీ పూర్తి చేసి బి.ఎడ్ అర్హత కలిగి 44 సంవత్సరముల వయసులోపు వారు బోధనలో మూడు సంవత్సరముల అనుభవం కలిగి ఉండాలని అభ్యర్థులు జనగామ జిల్లాకు చెందిన వారే దరఖాస్తు చేసుకోవాలని అధికారి తెలియజేశారు. దరఖాస్తులను ఈనెల 19వ తేదీ నుండి 26వ తేదీ సాయంత్రం నాలుగున్నర గంటలలోపు కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం రూమ్ నెంబర్ ఎఫ్-25 లో అందచేయాలని మరిన్ని వివరములకు 9951933034, 9059679793, 9346951278 నంబర్లకు సంప్రదించాలన్నారు. ఇతర వివరములకు కలెక్టర్ కార్యాలయంలోని సంబంధిత జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాల్సిందిగా తెలిపారు.

# అమెరికా కాన్సస్ స్టేట్ యూనివర్సిటీతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం పునరుద్ధరణ

**ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**

బుద్వేల్, జూన్ 18(ప్రభాత ఉదయం) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అమెరికాలోని కాన్సాస్ స్టేట్ యూనివర్సిటీతో ఎంతో కాలంగా ఉన్న సత్సంబంధాలను 12 ఏళ్ల విరామం తరవాత బుదవారం పునరుద్ధరించుకొంది. కాన్సస్ విశ్వవిద్యాలయం ప్రముఖ ప్రొఫెసర్, పంటల పరిశోధనా సంస్థ సంచాలకులు ప్రొఫెసర్ వి. వరప్రసాద్, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఈ మేరకు వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ సందర్భంగా అల్దాస్ జానయ్య మాట్లాడుతూ 1964లో ప్రస్తుత వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటైన సమయంలో కాన్సస్ విశ్వవిద్యాలయం సహకరించిందని వివరించారు. అదేవిధంగా 70 ఏళ్ల క్రితం



అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న ఇరు సంస్థల అధికారులు

రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాల, వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని 17 మంది ప్రొఫెసర్లకు పీ హెచ్ డీ చేసే అవకాశం కల్పించి మానవ వనరుల అభివృద్ధికి సాయం చేసిందని జానయ్య తెలిపారు. బుదవారం పునరుద్ధరించుకున్న ఒప్పందం ప్రకారం ఇటీవల ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం లో ఏర్పాటుచేసిన డిజిటల్ వ్యవసాయ కేంద్రం, సహజ వనరులు, పర్యావరణ కేంద్రానికి సంబంధించిన పరిశోధనాంశాలకు కాన్సస్ విశ్వవిద్యాలయం పూర్తి సహకారం అందిస్తుందని జానయ్య వివరించారు. కృత్రిమ మేధస్సుతో కూడిన సాంకేతిక పరిజ్ఞానాభివృద్ధికి సహకరిస్తుందన్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం యూజీ, పీజీ విద్యార్థులకి, విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలకి 3 నుండి 6 నెలల్లో ఆయా రంగాల్లో శిక్షణ అందించడానికి కాన్సస్ విశ్వవిద్యాలయం అంగీకరించిందని జానయ్య పేర్కొన్నారు. అదేవిధంగా త్వరలో వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలకి అధునాతన సాగు పద్ధతులు, పరిజ్ఞానంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వవలసిందిగా ఉపకులపతి అల్దాస్ జానయ్య చేసిన సూచనకి కాన్సస్ విశ్వవిద్యాలయం అంగీకరించింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సీ హెచ్ విద్యాసాగర్, అధికారులు, పూర్వ ఉపకులపతి డాక్టర్ సురవరం రఘువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం

చెన్నూర్, జూన్ 18. (ప్రభాత ఉదయం) : మండలంలోని నారాయణ పూర్ బీఆర్ఎస్ నాయకుడు వెంకటేష్ గ్రామస్తులతో కలిసి దాతల నుండి సేకరించిన 10వేల రూపాయలు గ్రామంలోని నిరుపేద విద్యార్థి అయిన రంజిత్ కు అందజేశారు. గ్రామంలోని దుర్గం చిన్నక్క కిష్టయ్యల కుమారుడైన రంజిత్ ఉస్మానియా యూనివర్సిటీలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా, అట్టి విషయాన్ని చెన్నూరు మండల మాజీ వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి ఇటీవలే 25వేల ఆర్థిక సాయం అందించారని, నేడు ఆయన మనవరాలు రియాన్స్ ద్వారా మరో 10వేలు సాయం అందించారని వెంకటేష్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నా డాక్టర్ కావాలనే సంకల్పంతో చదువుల్లో రానిస్తున్న రంజిత్ కు ప్రతీ ఒక్కరూ అండగా ఉండి 9398028735 నెంబరుకు ఫోన్ పే ద్వారా తోచిన సాయం అందించి రంజిత్ ను ఆదుకోవాలని వెంకటేష్ కోరారు.

# కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందించిన బండి రమేష్**



కూకట్‌పల్లి, జూన్ 18 (ప్రభాత ఉదయం) నియోజకవర్గ సమస్యల పరిష్కార%శీ% కోసమై టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ రెవెన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ బోర్డ్ ఎండి గౌతమ్ ను బుధవారం వారి కార్యాలయాల్లో కలిశారు. ప్రధానంగా నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి కాలనీ గృహ సముదాయాల రిజిస్ట్రేషన్లు ఎప్పటినుంచో పెండింగ్ ఉండడాన్ని రమేష్ వారి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్థానిక నివాసుల సౌకర్యార్థం వాటిని రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం హై లెవెల్ కమిటీని నియమించాలని వారిని రమేష్ కోరారు. హౌసింగ్ బోర్డు ఇళ్ళు లబ్ధిదారులకు కేటాయించి సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ రిజిస్ట్రేషన్స్ కాకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. 630 అల్పాదాయ వర్గాల గృహాలతోపాటు, 270 సంపూర్ణ గృహాలు హిందూ ప్రాజెక్టులోని విల్లాలు, ఫ్లాట్స్, మంజీరా ఫ్లాట్స్ కేవలం చిన్న చిన్న కారణాలతో రిజిస్ట్రేషన్స్ ఆగిపోయాయన్నారు. అలాగే జేఎన్టీయూ పక్కన ఉన్న సాయి నగర్ ప్లాట్స్ రిజిస్ట్రేషన్ చిద్కో ప్రాజెక్ట్ విషయంలోనూ త్వరితగతిన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు వారికి వినతిపత్రం సమర్పించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు తగు సూచనలు ఇచ్చినట్లు రమేష్ పేర్కొన్నారు.


# మానసిక ప్రశాంతత పెంచేందుకు యోగా దోహదపడుతుంది

**మాధవరం కాంతారావు**




కూకట్‌పల్లి, జూన్ 18 (ప్రభాత ఉదయం) ప్రస్తుత సమాజంలో యాంత్రికమైన జీవనశైలితో ప్రతిఒక్కరూ ఒత్తిళ్ళకు గురవుతున్నారని, మానసిక ప్రశాంతత, శారీరక పటుత్వం పెంచేందుకు యోగా దోహదపడుతుందని కూకట్ పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాధవరం కాంతారావు అన్నారు. యోగా కొన్ని వేల సంవత్సరాల క్రితం భారతదేశంలో పుట్టింది. ఋగ్వేదాలు, పౌరాణిక పుస్తకాలలో కూడా యోగా గురించి ప్రస్తావించబడింది. యోగాకు ముందు గురువే శివుడని చెబుతారు. మనస్సు, శరీరం మధ్య సామరస్యాన్ని తీసుకురావడానికి యోగా పనిచేస్తుంది. భారతీయ యోగాను చూసి ముక్కున వేలేసుకునే విదేశీయులు నేడు యోగా వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుని ఆచరిస్తున్నారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో175 మంది మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. ఇక 2025 లో, అంతర్జాతీయ యోగా దినోత్సవం యొక్క థీమ్ " యోగా ఫర్ వన్ ఎర్త్, వన్ హెల్త్ ఉంటుందని, యోగా ద్వారా మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను, భారతీయుల జీవిన విధానాన్ని ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకొచ్చింది. మన భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఆయన స్ఫూర్తితో ప్రతి సంవత్సరం కూకట్ పల్లి స్వఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యోగా వేడుకలు నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరం జూన్ 21, ఉదయం 6 గంటలకు, కూకట్ పల్లి ఎన్.కే.ఎన్.ఆర్ గార్డెన్స్ లో నిర్వహించే అంతర్జాతీయ యోగా వేడుకలకు ఆరోగ్యాభిలాషులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కాంతారావు విజ్ఞప్తి చేశారు.

# ముష్కిన్ చెరువు అభివృద్ధికి సంబంధించిన మ్యాప్ విడుదల



రాజేంద్రనగర్,జూన్18(ప్రభాత ఉదయం) హైడ్రా,హెచ్ఎండిఏ వారు చేపట్టిన మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ పరిధిలోని ముష్కిన్ చెరువు అభివృద్ధి పనులు కేవలం సర్వే నెంబర్ 258,259,260,లకే పరిమితమైందని అధికారులు తెలిపారు. ఈ మేరకు మ్యాప్ ద్వారా తెలియజేసినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన విధంగా ఇతర సర్వే నెంబర్ 376,255,257,లకు సంబంధం లేదని మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు వివరించారు.

# ఆపరేషన్ కగార్‌ను ఆపాలని డిమాండ్

**సిపిఐపార్టీ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు**



రాజేంద్రనగర్, జూన్ 18 ప్రభాత ఉదయం: సిపిఐ రాజేంద్రనగర్ మండలంలోని మైలర్ దేవుపల్లి, మరియు లక్ష్మిగూడా, ఊడింగడ్డ, 10వ మహాసభ ఆనంద్ గౌడ్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు కామ్రేడ్ పుస్తకాల నర్సింగ్ రావు గారు మరియు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ పానుగంటి పర్వతాలు గారు పాల్గొన్నారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి పుస్తకాలు నర్సింగ్ రావు గ మాట్లాడుతూ దేశంలో మావోయిస్టులను ఏరివేత పేరుతో చంపుతాం అని బహిరంగంగా ప్రకటించడం రాజ్యాంగం కల్పించిన మనిషి జీవించే హక్కును కాలరాయడమేనని,చర్చలు జరపడానికి సిద్ధం అని ప్రకటించినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని,ఇతర దేశాలతో చర్చలు జరపడానికి సిద్ధమైన ప్రభుత్వం,స్వంత పౌరులతో చర్చలు జరపకపోవడం బీజేపీ దుర్నీతిని తెలియచేస్తుందన్నారు.ఆపరేషన్ కగార్ పేరిట మావోయిస్టులను అంతంచేయడానికి పూలుకుంది అని ఖనిజాలను అడవులను కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేయడానికి పర్యావరణం ను కాపాడుకోవాలంటే ఆపరేషన్ కాగార్ ను ఆపాల్సిందేనని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ పానుగంటి పర్వతాలు గారు మాట్లాడుతూ... సిపిఐ రాజేంద్రనగర్ మండలాల్లో అర్హులైనటువంటి నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డులు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి మరియు 100 వసంతాల లోకి అడుగుపెడుతున్న కమ్యూనిస్టు పార్టీ నాటి నుండి నేటి వరకు ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని ఆయన తెలిపారు రాజేంద్రనగర్ మండలంలోని అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం నుంచి రావలసినటువంటి పథకాలన్నీ కూడా అమలు చేయడానికి సిపిఐ పార్టీ కృషి చేయాలని ఆయన అన్నారు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండలంలో పేదల పక్షాన ఇళ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు మరియు రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి ఈ మాసభలు నూతన కమిటీని ప్రకటించారు

1.మైలర్ దేవుపల్లి కార్యదర్శిగా మమ్మద్ కాజా,సహాయ కార్యదర్శిగా సయ్యద్ సర్వర్ష ముగ్గురు కమిటీ నెంబర్లను ఎన్నుకున్నారు.

2 లక్ష్మిగూడ కార్యదర్శి జి.సదానంద గౌడ్ సహాయ కార్యదర్శిలుగా కే.మధు, మమ్మద్ కాజా మొహీనుద్దీన్, కమిటీ నెంబర్లుగా ముగ్గురిని ఎన్నుకున్నారు .

3.ఊడింగడ్డ శాఖ కార్యదర్శిగా పి.ఉషన్ ను సహాయ కార్యదర్శిగా ఆర్. రాములు ని ముగ్గురు కమిటీ నెంబర్లను ఎన్నుకున్నారు . జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎండి రియాజ్ , సిపిఐ మండల సహయ కార్యదర్శులు జె.విజయ్ ఆనంద్ గౌడ్,మహ్మద్ షఫీ సిపిఐ మండల ఆఫీస్ కార్యదర్శి సత్యం , మన్నన్ బాయ్, వాహిద్, సత్తార్, భాష భాయ్, జాంగిర్, కాజా భాయ్, శ్రీకాంత్, రిత్విక్ గౌడ్ సాయికుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాజేంద్రనగర్‌లో విద్యుత్ సరఫరాల అంతరాయం



రాజేంద్రనగర్, జూన్ 18 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో గురువారం వివిధ మరమ్మత్రా నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం అంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఎన్ ఐ ఆర్ డి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 2.00 గంటల నుండి 05.0 వరకు చిన్న నిర్వహణ , బలోపేతం పనుల కోసం ఎన్ ఐ ఆర్ డి, గ్రే హ్యాండ్స్,ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# ఎస్టీపీని సందర్శించిన జలమండలి ఈడీ

అంబర్ పేట, జూన్18(ప్రభాత ఉదయం) అంబర్‌పేట 212.5 ఎంఎల్‌డీ ఎస్‌టీపీని అధికారులతో కలిసి పరిశీలించిన జలమండలి ఈడీ మయాంక్ మిట్టల్. ఈ సందర్భంగా త్వరలో ప్రారంభించనున్న కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎస్టీపీ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. ప్రాంగణ ప్రవేశద్వారం, రహదారులు, పైలాన్, లాన్స్, పెయింటింగ్ వంటి అంశాలను పరిశీలించి మిగిలిన పెండింగ్ పనులను తక్షణమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎస్‌టీపీ ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమం జరుగనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, సీజీఎమ్ సుజాతలతో పాటు ఎస్టీపీ అధికారులు పాల్గొన్నారు.



# అమెరికాలోని కెన్సాస్ స్టేట్ యూనివర్సిటీతో తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఒప్పందం

హైదరాబాద్ (రాజేంద్రనగర్), జూన్ 18(ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యాన విద్యార్థుల నైపుణ్య శిక్షణ పెంపొందింపు, లోతైన ఉద్యాన పరిశోధనల కోసం అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల పరస్పర మార్పిడి, అలాగే సంయుక్త పరిశోధన కోసం తెలంగాణలోని శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, అమెరికాలోని కెన్సాస్ స్టేట్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ఉద్యాన వర్సిటీ తరఫున శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం తరఫున వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి, కన్సాస్ స్టేట్ యూనివర్సిటీ తరఫున సెంటర్ ఫర్ క్లైమేట్, డ్రాప్స్, కమ్యూనిటీస్ డైరెక్టర్ డాక్టర్ పివి వరప్రసాద్ అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో తెలంగాణ రైతులకు క్షేత్రస్థాయిలో ఉపయోగపడే మరిన్ని ఆవిష్కరణలకు బీజం పడిందని, అలాగే రాష్ట్రం విద్యన రంగానికి అంతర్జాతీయ పరిశోధన ప్రమాణాలను పెంచే దిశగా విశ్వవిద్యాలయం ముందుకు వెళుతుందని వర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. పంట కోత అనంతరం పరిజ్ఞానం, విలువల జోడింపు, సుస్థిర ఉద్యానరంగం, ఆధునిక ఆవిష్కరణలు, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ , మిషన్ లెర్నింగ్, ఫుడ్ సేఫ్టీ అంశాలలో కన్సాస్ స్టేట్ యూనివర్సిటీ ముందుందని ఈ అవగాహన ఒప్పందంతో తెలంగాణ విద్యార్థులు, రైతులకు మరిన్ని ప్రయోజనాలు ఉంటాయని వైస్ ఛాన్సర్ రాజిరెడ్డి అన్నారు అన్నారు. కెన్సాస్ స్టేట్ యూనివర్సిటీ డైరెక్టర్ పివి వరప్రసాద్ మాట్లాడుతూ.. అత్యంత ముఖ్యమైన సేఫ్టీ ఫుడ్, బయో సేఫ్టీ, %జ=xరాజు=-జూూ%9 వంటి ఆధునిక పరిశోధనల అనువర్తనాలను ఉద్యాన పంటల్లో ముఖ్యంగా కూరగాయలు, పండ్ల తోటల్లో ఉపయోగించి మేలైన పరిశోధన మేలైన ఫలితాలు పొందవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో అగ్రి బయోటెక్ ఫౌండేషన్ చైర్మన్, వ్యవసాయ వర్సిటీ మాజీ ఉపకులపతి డాక్టర్ సురవరం రఘువర్ధన్ రెడ్డి, వర్సిటీ డీన్ డాక్టర్ జే. చీనా, ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ శ్రీనివాసన్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పోతరాజు ప్రశాంత్, సుధాకర్ రెడ్డి, డాక్టర్ పిడియం సైదయ్య, ప్రొఫెసర్లు, పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలి

**చెన్నూరు మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ**



చెన్నూర్, జూన్ 18. (ప్రభాత ఉదయం) : అర్హులైన ప్రతీ ఒక్కరూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలని చెన్నూర్ మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణ అన్నారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని గృహజ్యోతి పథకంలో భాగంగా 2వందల యూనిట్ల ఉచిత కరెంటు, మహాలక్ష్మి పథకంలో భాగంగా 5వందల రూపాయలకే సబ్సిడీ గ్యాసు సిలిండర్ పొందని వారు మున్సిపల్ కార్యాలయ పని వేళల్లో ప్రజాపాలన రసీదుతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో కార్యాలయంలో నమోదు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ మురళీకృష్ణ తెలిపారు.





# పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యం

**సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**

చెన్నూరు, జూన్ 18. (ప్రభాత ఉదయం) పోరాటాలతోనే హక్కుల సాధన సాధ్యం అవుతుందని అందుకు ప్రతీ ఒక్కరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. బుధవారం రోజున చెన్నూరు మండల 8వ మహాసభకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ఎర్రజెండా ఆవిష్కరించారు. అనంతరం వంద సంవత్సరాల ఎర్రజెండా మహా ప్రస్థానంలో దున్నే వాడిదే భూమి అనే నినాదంతో మొదలై, పేదలకు భూములు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచి వారి సమస్యలపై పోరాటం చేసిందని, ఎర్రజెండా స్ఫూర్తితో కార్మిక కర్షకుల హక్కుల కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు చేసి హక్కులను, స్వేచ్ఛను సాధించి తెచ్చారని, అలాంటి మహనీయుల పోరాటాలనే ఆదర్శంగా తీసుకొని నేటి యువత కమ్యూనిజం వైపు అడుగులు వేసి భావి తరాలకు బంగారు బాటలు వేసి బాసటగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 21, 22న మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించబోయే జిల్లా నాల్గవ మహాసభకు సైతం పెద్ద ఎత్తున హాజరై, సభను విజయవంతం చేయాలని రామడుగు లక్ష్మణ్ కోరారు. అనంతరం నెన్నెల సమ్మయ్యను మండల కార్యదర్శిగా, సహాయ కార్యదర్శిగా బడికెల మధునయ్య, కోశాధికారిగా సూత్రం నారాయణ, పట్టణ కార్యదర్శిగా సుంకరి చందు, ప్రచార కార్యదర్శులుగా నెన్నెల రంజిత్, ఉల్లెందుల కృష్ణలను రామడుగు లక్ష్మణ్ నియమించారు.

# రైలు ఢీ కొని ఒకరు దుర్మరణం



ఉడంగడ్డ రైల్వే ట్రాక్ వద్ద మరణించిన మహ్మద్ అబ్దుల్ మాజిద్

బుద్వేల్, జూన్ 18(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ ఉడంగడ్డ రైల్వే స్టేషన్ వద్ద రైలు ఢీ కొని ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బుధవారం సంతోష్నగర్ మాదన్న పేట్ కు చెందిన మహ్మద్ అబుల్ మాజీద్ (45) అనే వ్యక్తి ఉడంగడ్డ రైల్వే స్టేషన్ వద్ద రైలు పట్టాలు దాటుతున్నాడు. అదే సమయంలో గుర్తు తెలియని రైలు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో మహ్మద్ అబ్దుల్ మాజీద్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608